కాఫీ కొనుగోలుపై దృష్టి సారించాలి

- జిసిసి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- రివ్యూ మీటింగ్‌లో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : జిసిసి రాష్ట్ర కార్యాలయం విశాఖపట్నంలో జిసిసి సిబ్బందితో రివ్యూ మీటింగ్ జిసిసి ఎండి కల్పన కుమారి అధ్యక్షతన జరిగింది ఈ రివ్యూ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జిసిసి లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కాఫీ కొనుగోలుపై దృష్టి సారించాలని 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోలు లక్ష్యంగా పనిచేయాలని జిసిసి బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులపై దృష్టి పెట్టాలని ఎక్కడ తప్పు జరిగిన ఊరుకునేది లేదని కాఫీ కొనుగోలులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని జిసిసి పట్ల గిరిజన రైతులకు ప్రజలకు నమ్మకం కలగాలని ప్రజలకు జవాబు దారితనంగా మెలగాలని జిసిసి బలోపేతానికి గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని జిసిసి అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని జిసిసి ఉద్యోగస్తులను రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జిసిసి ఎండి కల్పనకుమారి రాష్ట్ర జిల్లా మండల స్థాయి జిసిసి అధికారులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు, పెన్షన్లు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు ఎప్పుడు?

సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ, ఇరవాడ దేముడు

విశాలాంధ్ర-కొయ్యూరు : కూటమి ప్రభుత్వము రాష్ట్ర ప్రధానికాన్ని మోసం చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందని అల్లూరి సీతారామరాజు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పుట్టుక సత్యనారాయణ, విమర్శించారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వము డిసెంబర్ 2 నుండి రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరుకు ఆన్లైన్లో అర్హులైన దరఖాస్తుదారులందరూ నమోదు చేసుకోవాలని అట్టహాసంగా ప్రకటించినా ఎక్కడ కూడా ఆన్లైన్లో నమోదుకు నోచుకోవడం లేదని ఆయన అన్నారు. పనులు మానుకొని సచివాలయాలు, మీసేవ కేంద్రాల చుట్టూ కాళ్లు అడిగేలా తిరుగుతున్న ఆన్లైన్ లోనమోదు కావడం లేదని లబ్ధిదారులు బుగ్గోలు పెడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించన సమయం దాటి వారం రోజులైనా నేటికీ ఎందుకు నమోదు కావడం లేదో అర్థం కావడం లేదని దీనిపై అధికారులు రాష్ట్ర ప్రభుత్వము స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మారుమూల ప్రాంతాల్లో నుండి కాలినడకనతో పాటు వందలాది రూపాయలు ఖర్చులు పెట్టి వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు కాకపోవడం తో నిరాశగా వెను తిరుగుతున్నారన్నారు. అదేవిధంగా సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఉచితంగా ప్రకటించడంతో ఆన్లైన్ లో నమోదు చేసుకొని గ్యాస్ బండలు డబ్బులు పెట్టి విడిపించుకున్న ఇప్పటివరకు అనేకమందికి డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లో నమోదు కావడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఇప్పటికైనా సాంకేతిక పరమైన విషయాలను పరిశీలించి లబ్ధిదారులకు సేవలు సక్రమంగా అందేటట్లు చూడాలని ఆయన సూచించారు.

పెండింగ్‌లో ఉన్నా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

- ప్రతి గిరిజన వసతి గృహాల్లో హెల్త్ వాలంటీర్‌లను నియమించాలి
- గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మరణాలు అరికట్టాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన బి.నాసర్

విశాలాంధ్ర-పాడేరు : పెండింగ్‌లో ఉన్నా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర ప్రధాన బి.నాసర్ అన్నారు. జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో ఐటీడీఏ వద్ద నిర్వహించిన భారీ ర్యాలీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, సహాయ కార్యదర్శి మస్తాన్, ఉపాధ్యక్షులు ఫణింద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాసర్జీ మాట్లాడుతూ ప్రతి గిరిజన వసతి గృహాల్లో హెల్త్ వాలంటీర్‌లను నియమించాలని, గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మరణాలు అరికట్టాలన్నారు.గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కళాశాలలో పాఠశాలల్లో అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయని, కాలేజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియాంబర్స్, స్కాలర్షిప్‌లు విడుదల చేయకపోవడం వల్ల చదువుకోలేక, చదువును దూరమవుతున్నారన్నారు. చదువు మధ్యలోనే వదిలేసి కూలీపనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు. కాస్మోటిక్స్ ఇవ్వకపోవడంవల్ల గజ్జి దురదలతో అనారోగ్యల బారిన విద్యార్థిని విద్యార్థులు పడుతున్నారన్నారు. హెల్త్ వాలంటీర్స్ లేకపోవడం పాఠశాలల్లో సరైన వైద్యం అందకపోవడం వల్ల మృత్యువాత పడుతున్నారన్నారు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో పని చేస్తున్న వర్కర్లకు ప్రభుత్వం జీతాలు చెల్లించక పోవడంవల్ల స్థానికి వార్డెన్లు మెస్ బిల్లు ఛార్జిలు కట్ చేసి జీతాలు ఇవ్వడం వల్ల విద్యార్థి విద్యార్థినులకు పౌష్టికహారం అందడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి, ఐటిడిఏ అధికారులకు, గిరిజన విద్యార్థిని విద్యార్థులపై చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. హెల్త్ వాలంటీర్ లను నియమించి, విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి మరణాలను అరికట్టాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఎదుర్కొంటున్నా అనేక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే మరోసారి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్షులు వి.కృష్ణ, జిల్లా నాయకులు పురిస్తాన్, తనీష్, అభిరామ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-జీమాదుగుల : మండలం కె.కోడపల్లి పంచాయతీ బంధావీధి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదేశాల మేరకు పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిర్వహించి నట్లు వంజరి చిరంజీవి నాయుడు శ్రీనివాస్ నాయుడు అన్నారు ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి సభ్యత్వాలు. నమోద కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి గెమ్మెలి వెంకట్ బంధావీధి మాజీ సర్పంచ్ పలాసి పెంటయ్య పలాసి కొండబాబు సీనియర్ నాయకులు కొండపల్లి పిన్నయ్య దొర బూత్ఇంచార్జి నూకరాజు మాజీ ఎంపీటీసీ పలసి సూరిబాబు టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరకు అంతరయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వి. వి. ఎన్. అప్పారావు తెలిపారు. మండల కేంద్రంలోని 33/11కేవి సబ్ స్టేషన్‌లో మరమత్తు పనులు చేయించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మండలం లోని పోతంగి,కొర్ర, కించుమం, కొల్లాపుట్, గసభ, సాగర, సోవ్వ,కొర్రై, గుంటగన్నెల, గుంటసీమ, ఆ రమ, తూటంగి, కితలంగి, కంద్రుం సుమారు 14 పంచాయతీల్లో నీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం మూడు వరకు విద్యుత్ సరఫరకు అంతరాయం ఏర్పడనుందని అన్నారు. ఆయా పంచాయతీ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వ్యవసాయ అధికారిని ఉమాదేవి

విశాలాంధ్ర-కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఆవరణలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిం చడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని డి.ఉమాదేవి తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో వ్యవసాయ అధికారిని ఉమాదేవి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు ఎంపీటీసీలు కూటమి ప్రభుత్వంలో నాయకులు వ్యవసాయ రైతులు హాజరుకావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

13 నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : భూ సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచే రెవెన్యూ సదస్సులను ఈనెల 13 నుంచి నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ తహసిల్దార్ ముజీబ్ తెలిపారు. మండల వ్యాప్తంగా 18 పంచాయతీల పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9నుంచి 2 వరకు, రెండు నుంచి ఐదు గంటల వరకు సదస్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి నల్లరాయి క్వారీ నిలుపుదల చేయాలి

కురిడేమెట్ట, కొత్తాబు గ్రామ ప్రజలు ఆందోళన

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా పాడేరు కేంద్రానికి కూతవేటి దూరంలో ఉన్నా గబ్బంగి పంచాయితీ దేవరపల్లి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీ నిలుపుదల చేయాలని సోమవారం కురిడిమేట్ట, కొత్తబు గ్రామ ప్రజలు నల్లారాయి క్వారీ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తూ, నల్లరాయి క్వారీ ముఖద్వారాన్ని పెద్దపెద్ద బండరాళ్లతో లోపలకు ఎటువంటి వాహనాలు వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలు మాట్లాడుతూ నల్లరాయి క్వారీ నిలుపుదల చేయాలని అనేకసార్లు నల్లరాయి క్వారీ నిర్వహిస్తున్న మైనింగ్ మాఫియా యాజమాన్యానికి చెప్పిన ఎటువంటి స్పందన లేదని, నల్లరాయి క్వారీలో బ్లాస్టింగ్లు నిర్వహించినప్పుడు భూమి కంపించి దుమ్ము ధూళి చేరి, గృహాలు బీటలు వాలి, ఇంటిలో సమగ్రితో పాటు రేకులు కిందపడి ఇళ్లలో అడకపై ఉన్న బిందెలు తపెలాలు పడుతున్న పరిస్థితి నెలకొంటుందని, ఈ క్వారీ మొదలు పెట్టిన నుండి మా గ్రామంలో చిన్నపిల్లలు సుమారుగా ఆరుగురు, గర్భిణీలు బాలింతలు నలుగురు మృత్యువాత పడ్డారన్నారు. ఈ సంఘటనలపై అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన కనీసం పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా మైనింగ్ మాఫియాతో చేతులు కలిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నల్ల రాయి క్వారీ నిలుపుదల చేయాలని రాజారావు, కళావతి, మోహన్ రావు, రమేష్, మహేష్, కృష్ణమూర్తి, కృష్ణ బాబు, కాసులమ్మ, బాలకృష్ణ, బొంజుబాబు, బాలన్న, బలరం, రాంబాబు, సూర్యకాంతం, కాంతమ్మ, బాలమి, లింగమ్మ, చిట్టిబాబు, ఈశ్వరరావు, రాధాకృష్ణ, సురేష్, కుమార్, నూకరాజు, పండన్నఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూద్దాం.

పోలవరం నిర్వాసితుల సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఎటపాక : పోలవరం నిర్వాసితుల సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ ఓప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు, పునరావాసం, పరిహారం కోసం నిర్వహిస్తున్న సదస్సు విజయవంతం. చేయాలని కోరారు. ఈనెల 10వ తేదీ నా పశ్చిమ గోదావరి జిల్లా, వేలేరుపాడు మండలములో జరిగె నిర్వాసితుల సదస్సుకు వేలాదిగా తరలి రావాలని కార్యకర్తలకు, నిర్వాసితులకు పిలుపునిచ్చారు.

కరెంట్ షాక్‌తో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

విశాలాంధ్ర-పెదబయలు : కరెంటు షాక్‌తో ఒకే కుటుంబానికి చెందిన తల్లి కొడుకు, కూతురు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో గల కిముడుపల్లి పంచాయతీ గడుగుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే అల్లూరి జిల్లా పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీకి చెందిన గడుగుపల్లి గ్రామంలో కొర్ర మోహన్ రావు తన కుటుంబంతో కలిసి ఊరి చివరలో గృహం నిర్మించుకొని వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. సోమవారం పెదబయలు వారపు సంతకు మోహన్‌రావు ఉదయం 10గంటలకు బయలుదేరి వెళ్లారు,11:30 నిమిషాలకు మోహన్‌రావు భార్య లక్ష్మి ఉతికిన బట్టలను ఆరబెడుతూ ఉండడంతో తన పెద్ద కుమారుడైన కొర్ర సంతోష్ కు కరెంటు షాక్ కొట్టడంతో కొడుకును కాపాడాలన్న తపనతో కాపాడే ప్రయత్నం చేసి కుమారుడుని ముట్టుకుంది. తల్లిని కాపాడాలని కుమార్తె కొర్ర అంజలి తల్లిని ముట్టుకోవడంతో కరెంటు షాక్ తగిలి ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు, సమాచారం తెలిసిన వెంటనే కిముడుపల్లి వీఆర్వో సంధ్యారాణి పెదబయలు పోలీస్ స్టేషన్ ఎస్సై రమణకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై రమణ తాసిల్దార్ రంగారావు హుటాహుటిన గడుగుపల్లి గ్రామంలో చేరుకొని విచారణ చేపట్టి ప్రమాదానికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈవిషయంపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై రమణ తెలిపారు. ఈ సంఘటనపై విషయం తెలుసుకుని స్థానిక సర్పంచ్ శోభారాణి వైకాపా నాయకుడు తమన్న మృతుని కుటుంబాన్ని పరామర్శించారు ఈ సంఘటనతో గడుగుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబాన్ని చెందిన ముగ్గురు మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు పడిన బాధ వర్ణనాతీతం.

వలంటీర్ల జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా వాలంటీర్లతో ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో సోమవారం ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వలంటీర్ల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షునిగా పి.కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రావణి, ఆశలను అలాగే కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు ఆర్వీఎస్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా వాలంటరీ వ్యవస్థ పట్ల ప్రస్తుత ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏమేరకు ఉందో తెలియజేయాలని ప్రశ్నించారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలలో భాగంగా వాలంటీర్లకు నెలకు పదివేల రూపాయల గౌరవ వేతనం అందించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అధికారం వచ్చిన వెంటనే వారిని విధుల్లోకి తీసుకుంటామని ఇచ్చిన హామీ నేటికి 6 నెలలు గడుస్తున్నా ఏమాత్రం చిత్తశుద్ధి లేదని కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబెట్టారు. ముఖ్యంగా వాలంటీరీ వ్యవస్థ వలన ప్రతి అవ్వ, తాతలకు అలాగే విద్యార్థులకు, వికలాంగులకు ఇంటి వద్ద నుండే వారి సమస్య పరిష్కారమయ్యే దిశగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఈ వాలంటరీ వ్యవస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగిందని, అయితే గడిచిన ఎన్నికలలో వాలంటీర్లను బలవంతంగా గత ప్రభుత్వం రాజీనామాలు చేయించి చిక్కుముడి పెట్టారని విమర్శించారు. అలాగే స్కీం వర్కర్లపై, అంగన్వాడీలపై, చిరుద్యోగు లపై రాజకీయ వేధింపులకు గురి చేయడం సరైనది కాదని విమర్శించారు. అనంతరం వాలంటీర్ల జిల్లా ఎన్నిక నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా ఆర్వీఎస్ కుమార్, జిల్లా అధ్యక్షునిగా పి.కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రావణి, ఆశ, జిల్లా కార్యదర్శిగా ఆర్.సురేంద్ర, సహాయ కార్యదర్శులుగా భారతి, క్రాంతి, కోశాధికారిగా జి.రాంబాబు, ఈసీ సభ్యులుగా సౌజి, ఎస్. క్రాంతి, టి.దుర్గా, కె.రజినిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, ఉప కార్యదర్శి బలగ రాధ, రాష్ట్ర వాలంటీర్ కార్యవర్గ సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలో గత కొన్ని రోజులుగా ఏపీ గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐటిడిఏ అడవి తల్లి ముఖద్వారం వద్ద గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా సోమవారం ఆదివాసి జేఏసీ నాయకులు, సిపిఐ, సిపిఎం పార్టీకి చెందిన నాయకులు మరియు గిరిజన ఉద్యోగులు, నిరుద్యోగ యువత ఈ కార్యక్రమంలో పాల్గొని శాంతియుత నిరసన ర్యాలీ సీతంపేట ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానం నుండి ర్యాలీ చేసుకుంటూ బస్టాండ్ సెంటర్ వద్ద మనవ హారం చేపడుతూ ఔట్సోర్సింగ్ గిరిజన గురుకుల ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 22 పి.ఆర్.సి ప్రకారం సీఆర్పీలుగా నియమించి జీతభత్యాలు చెల్లించాలని కోరారు, గురుకుల అవుటర్సింగ్ ఉపాధ్యాయులకు ఇచ్చిన సోకేజ్ నోటీసులు తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, గిరిజన ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, విద్యార్థులకు మంచి మెనూ అందించాలని కోరారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని తెలిపారు. అనంతరం ఐటిడిఏ లో ఏపీవో చిన్న బాబుకు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, ఆదివాసి జేఏసీ నాయకులు బిడ్డక శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ నాయకులు బిడ్డక అప్పారావు, ఎస్బిఐ రిటైర్డ్ మేనేజర్ నాగేశ్వరరావు, పురుషోత్తం, సర్పంచులు, ఎంపీటీసీలు, ఔట్సోర్సింగ్ గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల వీఆర్‌ఓల సంఘం అధ్యక్షునిగా రాయిపల్లి బలరామ్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం అధ్యక్షునిగా రాయిపిల్లి బలరామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, కార్యదర్శిగా గంట సురేష్, సహాయ కార్యదర్శిగా కోమటపల్లి పద్మ, కోశాధికారిగా మిరియాల హరికృష్ణ, గౌరవ అధ్యక్షులుగా దూసి తిరుపతిరావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఆర్. వినాయకడి, మోహనరావు దుర్గా ప్రసాద్, బి. చిన్నపుదొర, డి.రౌద్రమ్మలు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో అధికారుల బృందం పెన్షన్ల పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం : జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద మండలంలోని లచ్చయ్యపేట గ్రామాన్ని ఎంపికచేయగా సోమవారం నాడు పార్వతీపురం, బలిజిపేట మండలాలకు చెందిన మండలస్థాయి అధికారులు ప్రసాదరావు, సన్నిబాబు, చిరంజీవులు, రమణమూర్తి, కృష్ణారావు, సింహాచలం, అంబేద్కర్, పుష్పారావు, దివాకర్,నగేష్ లతో పాటు రెండుమండలాలకు చెందిన 10మంది వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొని సర్వేను నిర్వహించారు. ఎంపీడీవో పి.త్రివిక్రమరావు, డిఎల్‌డిఓ రమేష్ రమణలు దగ్గరుండిపర్యవేక్షణ అధికారులుగా పరిశీలించారు. అక్రమ పింఛన్లు తొలగించేందుకు ప్రభుత్వం ప్రతీ జిల్లాలో ఒక పంచాయతీని ఎంపిక చేసి సర్వే నిర్వహిస్తుంది. దీనిలో భాగంగానే లచ్చయ్యపేటలోని 394 మంది పెన్షన్ దారుల ధ్రువీకరణపత్రాలను పరిశీలించే విధముగా రెండు మండలాల అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలన చేస్తున్నారు. వెలుగు అధికారులు కూడా దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. పెన్షన్ దారుల సధరం సర్టిఫికెట్లను, మిగిలిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్నారు. పరిశీలించిన అనంతరం నివేదికలను జిల్లా అధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

13న రైతు సమస్యలపై ఆందోళన : మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : రాష్ట్ర వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 13వ తేదీన రైతు సమస్యలపై ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ రైతన్నలకు ఇస్తామన్నా పెట్టుబడి సాయం ఇవ్వకపోవడంతో వారంతా తీవ్ర ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వారి తరఫున పోరాడేందుకు రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు జగన్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13వ తేదీన రైతు సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్న సందర్భంగా ఆరోజు మన పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో వందలాది మంది రైతన్నల సమక్షంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి కూడా తప్పకుండా నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలుపుతూ ముఖ్య నాయకులకు మాజీ ఎమ్మెల్యే దిశానిర్దేశం చేస్తూ పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సీనియర్ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల దృష్టికి లిఫ్ట్ ఇరిగేషన్ సమస్య

విశాలాంధ్ర-జియమ్మవలస : రాష్ట్ర మంత్రుల దృష్టికి మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రక్రియను అరకు పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ తీసుకువెళ్లారు. సోమవారం ఆయన రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును ఆయన కలిశారు. 2016వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు 40 కోట్ల రూపాయలు మంజూరు చేశారని అయన గుర్తు చేశారు కానీ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కేవలం టిడిపి ప్రభుత్వం ద్వారా మాకు మేలు జరిగేలా మంజూరు చేశారనే అక్కసుతో స్థానికంగా ఉన్న అప్పటి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఆ జీవోను రద్దు చేయించారని చెప్పారు. దీనిపై మరలా ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు గారే న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పళ్ళ రాంబాబు తోటపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మూడడ్ల సత్యంనాయుడు తదితరులు ఉన్నారు.

స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఏఎస్పీకి ఎఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర-బెలగాం : ఇటీవల బస్ బోల్తా పడిన సంఘటనలో విచారణ జరిపి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎఎస్పి అంకిత సురానాకు సోమవారం ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్వతీపురం మండలం బాలగుడబ సమీపంలో బస్సు బోల్తా పడిందని, ఈ. ప్రమాదంలో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందడం బాధాకరమన్నారు. కొంతమంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటకు వచ్చారని, విద్యార్థులు నెమ్మదిగా వెళ్ళమని చెప్పినా డ్రైవర్ మద్యం మత్తులో పట్టించుకోలేదన్నారు. కావున చెడు అలవాట్లు ఉన్న డ్రైవర్లను ఎలా నియమిస్తారని, కావున పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అనేక విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడుపుతున్నారని వాటిపై నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు భీమరాజు సహాయ కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా పోస్టర్లు

విశాలాంధ్ర-మోతుగూడెం : చింతూరు మండలం, మోతుగూడెం పంచాయతీ పరిధిలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్‌లు. మోతుగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఒడియా క్యాంప్ ఇంతులూరు వాగు, మోతుగూడెం పొల్లూరు వెళ్లే రహదారి వద్ద మావోయిస్టులకు వ్యతిరేకంగా ఈపోస్టర్లు వెలిశాయి. మావోయిస్టులు డిసెంబర్ 02వ తేదీ నుండి 08వ తేదీ వరకు చేపట్టిన వారోత్సవాలకు వ్యతిరేకంగా, మావోయిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఈ పోస్టర్లు వెలిశాయి.

200 నాటు సారా ప్యాకెట్లతో వ్యక్తిని అరెస్ట్

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఉదయం10 గంటలకు కన్నంపేట గ్రామానికి చెందిన చీకటి ఆదినారాయణ తండ్రి : అడివిన్ దొర అను అతనిని మేళాపువలస జంక్షన్ వద్ద 200 నాటుసార ప్యాకెట్లతో పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం సాలూరు జెఎఫ్ సీఎం కోర్టుకి పంపడమైనది. తెలిపారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని కలిసిన ఎస్పీ మాధవ్‌రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం డిఆర్సి సమావేశంలో పాల్గొన్నందుకు మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసారు.

రెగ్యులర్ డీడీని నియమించాలి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ఐటిడిఏకు రెగ్యులర్ గిరిజన సంక్షేమ సాధికారత అధికారి (డిడి) నియామకం చేపట్టాలని మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మంచాల ఈశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్లా సురేష్, ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్‌లు తదితరులు కోరారు. ఈమేరకు వారు మాట్లాడుతూ పార్వతీపురం ఐటీడీఏ లో గతంలో పనిచేసిన రెగ్యులర్ డిడి బదిలీ అయిన నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడిని ఇన్చార్జ్ గా బాధ్యతలు ఇచ్చి ఉన్నారని దానివలన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పర్యవేక్షణ లోపంతో పాటు ఆఫీసులో సంబంధిత పనులకు అందుబాటులో లేకపోవడం వివిధ రకాలుగా ఇబ్బందులు గురౌతున్నారని కావున పార్వతీపురం ఐటిడిఏకు రెగ్యులర్ గిరిజన సంక్షేమ సాధికారత అధికారి (డిడి) నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు.

19న ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ 6వ రాష్ట్ర మహాసభ

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) 6వ రాష్ట్ర మహాసభను విజయవాడ, హనుమాన్ పేట దాసరి భవన్ లో (సిపిఐ కార్యాలయం) కార్మిక బంధు వెల్లంకి సుబ్బారావు సభా వేదిక నందు ఈనెల 19వ తేదీ ఉ.10గం.లకు జరుగుతుందని వైద్యారోగ్య శాఖలోని ఔట్ సోర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బంది అందరూ ఈ మహాసభకు హాజరై విజయవంతం చేయాలని ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పూదోట ప్రకాష్, ఏఐటీయుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ కోరారు. ఈ మేరకు పార్వతీపురం జిల్లా ఆసుపత్రి వద్ద మహాసభ యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ, వైద్యారోగ్య శాఖలోని ప్రభుత్వాసుపత్రులు, భోదనా కళాశాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ విభాగాల సిబ్బంది యొక్క సంక్షేమార్థం 5-5-2025న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కి అనుబంధంగా కార్మిక చట్ట ప్రకారం హెచ్-52గా రిజిష్టర్ చేయబడిన ఏకైక కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ అని అప్పటి నుండి ఈ సంఘం సాగిస్తున్న నిరంతర కృషి ఫలితంగా ఈనాడు సాధించుకొన్న ఔట్ సోరింగ్ సిబ్బందికి బకాయి వేతనాలు, 35 సెలవులు సాధించుకోవటం సంఘానికి గర్వకారణమన్నారు. అలాగే శానిటేషన్ సిబ్బందికి 16 వేలు వేతనం, ప్రావిడెంట్ ఫండ్, కార్మిక భీమా, వారాంతపు విశ్రాంతి దినములతో పాటు జాతీయ పండుగ సాధారణ సెలవులు వంటి సౌకర్యాలు దశలవారీ పోరాటాల ద్వారా అమలు జరిపించుకోవడం జరిగిందని ఇంకా చాలా ఆసుపత్రులలో ఈ సౌకర్యాలు అమలుకు నోచుకోలేదని, ఇందుకోసం సంఘ సహకారంతో సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో జీవో 549 సాధించుకున్న 16 వేలు వేతనం చెల్లించడం లేదని కార్మికుల వాటా, యజమాని వాటా 16 వేలలోనే మినహాయించటం పిఎఫ్ చట్టవ్యతిరేకమని, అది కూడా చెల్లించే వేతనానికి సరిపడా పిఎఫ్, ఇఎస్ఐ, జమలు, ఏజెన్సీలు సక్రమంగా చెల్లించుటలేదని, అదీగాక కొన్ని ఆసుపత్రులలో సంఘం బలంగా లేనందున వైద్యాధికారులు, ఏజెన్సీల నిర్లక్ష్యం వలన రూ.9 వేలు, 10 వేలు, 10,700, 11,200, సంఘం ప్రయత్నం జరిగిన చోట రూ. 11,859, 12,400, 13,200 చొప్పున వివిధ రకాలుగా వేతనాలు చెల్లించటం జరుగుతున్నదన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో మాదిరిగా ఆప్కోస్ లో చేర్చి రూ.26వేలు వేతనం సాదించుకోవలసిన అవసరం ఉందని అలాగే ఏపి న్యూ

సైంటిఫిక్ శానిటేషన్ పాలసీ 2015 క్రింద ఉన్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బంది అందరికి సమాన వేతనంగా 16 వేలు అమలు జరిపించుకోవలసి ఉందని, భవిష్యత్తులో రానున్న అన్ని సమస్యలపై సంఘాన్ని బలోపేతం చేసుకోవటం ద్వారా ఫలితాలు ప్రభుత్వం నుండి అమలు జరిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. కావున వైద్యారోగ్య శాఖలోని ఔట్ సోర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బంది అందరూ ఈ మహాసభకు హాజరై మన సంఘాన్ని బలపరచుకోవటం ద్వారా మన ఐక్యతను చాటుకొని భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుందామని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, మజ్జి చంద్రమౌళి, బాలక్రిష్ణ, జిల్లా ఆసుపత్రిలోని ఔట్ సోర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

మంచి దిగుబడి ఇచ్చిన వరి రకం ఆర్‌జిఎల్ 7039

వ్యవసాయాధికారి కే.తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : రైతులు మంచి దిగుబడినిచ్చిన వరి రకం ఎంచుకోవడం ద్వారా మంచి దిగుబడులు రావడంతో పాటు 20 రోజులు ముందుగానే పంట కోతకు వస్తుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పాంచాలి గ్రామంలో రైతు కొల్లా సత్యనారాయణ పండించిన చిరు సంచుల రకం ఆర్ జి ఎల్ 70 39 పంట కోత ప్రయోగంలో 40 బస్తాలు దిగుబడి రికార్డు అయిందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు తెలిపారు. సాధారణ ఆర్జిఎల్ 70 29 రకం తో పోలిస్తే 20 రోజులు ముందుగానే పంట కోతకు వస్తుందని స్వర్ణ మసూరి రకానికి బదులుగా ఈ చిరుసంచుల రకం వేసుకోవచ్చని తెగుళు తట్టుకొని నిలబడడంతో పాటు ఎలాంటి తెగుళ్ళ పురుగులు ఆశించలేదని తెలిపారు. సాధారణ ఆర్ జి ఎల్ 7029 రకం తో పోలిస్తే ఎత్తు తక్కువగా ఉంటుందని స్వర్ణ మసూరి రకానికి ఇంచుమించుగా సరిపోతుందని అన్నారు. స్వర్ణ మసూరి రకం సాధారణంగా పాము పొడ తెగులుకు అగ్గి తెగులుకు దోమపోటుకు గురవుతుందని ఈ చిరు సంచుల కొత్త రకానికి ఎలాంటి తెగుళ్ళ ఆశించలేదని జూలై 16న నారు పోసి ఆగస్టు 8న నాట్లు వేసి డిసెంబర్ 9న కోత కోయడం జరుగుతోందని తెలిపారు ఈ రకం కోత సమయానికి కూడా పచ్చగా ఉండి గడ్డి పశువుల మేతకు అనుకూలంగా ఉంటుందని కాబట్టి స్వర్ణ మసూరి(ఎన్ టి యు 7029) రకానికి బదులుగా రైతులు ఈ చిరు సంచుల ఆర్జిఎల్ 7039 రకాన్ని వేసుకుంటే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను ప్రకృతి సేద్య సిఆర్పి తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యంజిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తా

ప్రతి నియోజకవర్గాన్ని, ప్రతిగ్రామాన్ని సందర్శించి సమస్యలు పరిష్కారం చేస్తాం
నాలుగు నియోజకవర్గాల ఉమ్మడి పార్టీల నాయకుల ఆత్మీయ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు

విశాలాంధ్ర-పార్వతీపురం : 2024లో జరిగిన ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలో జరిగిన ఎన్నికలని, దీనిలో ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 164 సీట్లను గెలిచి ప్రభుత్వాన్ని స్థాపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. సోమవారం నాడు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అధ్యక్షతన ఆయనక్యాంపు కార్యాలయంకు పక్కనే నాలుగు నియోజకవర్గాల టిడిపి, బిజెపి, జనసేన నాయకుల ఆత్మీయ సమావేశంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చంనాయుడు మాట్లాడుతూ 2019-24 లోఒక్క అవకాశమని చెప్పి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిఎం అయ్యాడని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. నేనే శాశ్వతంగా సిఎంగా ఉండాలన్న జగన్ ఆలోచనలతో వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. టీడీపీ ఉంటే భవిష్యత్ ఉండదని టిడిపి నేతలుఅందరిని ఎన్నో ఇబ్బందులు పెట్టారని, చివరకు అందరి నేతలకు జైళ్లో పెట్టారన్నారు. వైఎస్ఆర్సీపీ గాలికి పుట్టిన పార్టీ అని, గత ఐదేళ్లలోఅన్నింటికీ ఓర్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిపక్ష పార్టీపై కక్ష సాధించే పార్టీ టిడిపి కాదని, చట్ట ప్రకారమే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కూటమికి రాష్ట్రంలోనూ భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలు, కేంద్రంలో కూడా 22 మంది ఎంపీలు పంపించడంతో కేంద్రం మన రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. బాధ్యత పెరిగింది కనుక వాళ్ళు దగ్గర పెట్టుకొని పరిపాలించడానికి అంతా కృషి చేస్తున్నామన్నారు. మొదటి రెండు మూడు నెలలు సమీక్షలు చేస్తే తప్ప రాష్ట్రంలో జరిగిన వినాశనం, అప్పులు, గత ప్రభుత్వం చేసిన తప్పులు తెలియలేదని, ఇప్పటికీ అవగాహన రావడంతో అభివృద్ధిపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. గతప్రభుత్వంలో వ్యవస్థలను నాశనం చేశారని, అప్పులు పెద్ద

ఎత్తున చేసారని, అన్ని శాఖలలో అప్పులు పెంచారని చెప్పారు. ప్రభుత్వం స్థాపించేనాటికి వెంటిలేటర్ పై ఉన్న మనకు ప్రధానమంత్రి మోడీ సహాయంతో నేడు ఆక్సిజన్ పీల్చే స్థాయికి వచ్చామన్నారు. గత ప్రభుత్వంలో సిఎంకు ఫోటోలు పిచ్చి తప్ప చేసిన అభివృద్ధి లేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా60లక్షలు వరకు అర్జీలు రాగా వాటిలో 49లక్షలు భూముల సమస్యలే ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు నేడు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, వాటి ద్వారా భూసమస్యలు పరిష్కారం చేసుకోండని తెలిపారు. ఈనెల 15న వైయస్సార్సీపి రైతుల సమస్యలపై కలెక్టర్లకు వినతిపత్రాలను అందజేస్తామని ప్రకటించడం మీకు సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. నేడు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు నాలుగు గంటల్లోగా చెల్లింపులు చేస్తున్న ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సంగణాని మాటలు పలకవద్దని సూచించారు. జిల్లాలో ఇంటింటికి మంచినీరు అందించేందుకు 1467 కోట్ల రూపాయలు ప్రణాళికలను కలెక్టర్ సిద్ధం చేశారని తెలిపారు. జిల్లాలో రోడ్ల నిర్మాణానికి 260 కోట్లు కేటాయించడంతో పాటు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 360గ్రామాలకు రోడ్లులేని గ్రామాలుగా గుర్తించామని, విడతల వారీగా నిధులు మంజూరు చేసి మూడేళ్లలో అన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. కార్యకర్తలు అందరికీ భరోసాగా ఉంటామని, త్వరలోనే రకరకాల నామినేటెడ్ పదవులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈనెల 14న సహకార సంఘాల ఎన్నికలు జరగనున్నాయని మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పార్టీ ఆదేశాలమేరకు నడుచుకోవాలన్నారు. త్వరలోనే వ్యవసాయ, మార్కెటింగ్ తదితర పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో ఎప్పటికప్పుడు పర్యటనచేస్తానని, అన్ని మండలాలు అన్ని గ్రామాలు సందర్శించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో సమస్యలను పరిష్కరించడానికి అంతా సమన్వయంతో ముందుకు వెళ్తామన్నారు. జంఝావతి, వెంగళరాయ సాగర్, పెదంకలం ఆనకట్ట, పూర్ణపాడు-లాభేసు వంతెన, ఏనుగులు సమస్య, లచ్చయ్యపేట చక్కెర కర్మాగార సమస్య, సాగునీరు త్రాగునీరు సమస్యలను తెలియజేయగా వాటన్నిటిని పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రులు తెలియజేశారు. మార్చి 31లోగా సీతానగరం వంతెన పనులు పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించామన్నారు. పూర్ణపాడు లాభేసు వంతెన పనులు కూడా టెండర్ ద్వారా ఏర్పాటు చేసి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఎంఎల్ఏలు విజయ్ చంద్ర, విజయ్ కృష్ణ, టీడీపి నేతలు వీరేష్ దేవ్, మాజీ ఎమ్మెల్యే భంజదేవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జనసేన నేత పాలూరు బాబు, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల టిడిపి బిజెపి జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సోషల్ మీడియా యాక్టివిస్టుకి అండగా వైసీపీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : వైసిపి సోషల్ మీడియా యాక్ట విస్టకి అండగా వైసిపి పార్టీ అండగా ఉంటుందని మాజీ శాసన సభ్యులు అలజంగి జోగారావు అన్నారు. జిల్లాలోని, పాలకొండ నియోజకవర్గం, వీరగొట్టాం మండలం, దశుమంతుపురం గ్రామానికి చెందిన సోషల్ మీడియా యాక్టివిస్ట్ అలజంగి యఘ్నేష్‌ని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు వడిగడుతూ ఇటీవల సిఐడి అధికారులచే అకారణంగా అరెస్టు చేయించి గుంటూరు తీసుకువెళ్లగా బాధితుడు తరపున వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలిచి లీగల్ టీమని పంపించి బెయిల్ ఇప్పించి తిరిగి యగ్నేష్ ను జిల్లా వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు గడిచిన శుక్రవారం అప్ప చెప్పి వారికి అండగా నిలిచిన విశయం అందరికీ తెలిసిందేనన్నారు. సోమవారం మన్యం క్యాంప్ కార్యాలయంలో మర్యాద యజ్ఞేష్ మర్యాద పూర్వకంగా కలుసుకొనగా నియోజకవర్గ వైసిపి ప్రజా ప్రతినిదులు, నాయకులు అంతా కలిసి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో అలజంగి యఘ్నేష్ ను శాలువాతో సత్కరించి సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ పైన గల అభిమానంతో అతనికి మద్దతుగా నిలిచాడు అన్న అక్కసుతో కూటమి ప్రభుత్వం అకారణంగా అరెస్టు చేసి తీసుకువెళ్లడం కూటమి అకృత్యాలకు అర్థం పడుతుంది అని, వారి వేధింపులను ఎదురించి నిలిచిన యఘ్నేష్‌కి తామంతా అండగా ఉన్నామని ఈ సందర్భంగా వైసిపి శ్రేణులతోపాటు మాజీ ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరి గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

కిటుముల పంచాయతీ సర్పంచ్ రమణమ్మ ఎంపీటీసీ పద్మ

విశాలాంధ్ర-చింతపల్లి : గతంలో పాలకులు పట్టించుకోకపోవడం వలన అభివృద్ధికి నోచుకోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని కిటుముల పంచాయతీ సర్పంచ్ గెమ్మేల రమణమ్మ అన్నారు. పంచాయతీ పరిధిలోని కిటుముల, పలడ గ్రామాలలో ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు వనుము పద్మ తో కలిసి సిమెంటు రహదారి పనులకు ఆమె శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కిటుముల లో 55 మీటర్లు, పలడలో సుమారు 85 మీటర్ల పనులు ప్రారంభించడం వలన ఆయా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పంచాయతీ అభివృద్ధి విషయంలో గతంలో ప్రజా ప్రతినిధులు పంచాయతీ అభివృద్ధిని పట్టించుకోక పోవడం వలన పంచాయతీలోని అనేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తాము గెలిచిన తర్వాత ఆ పరిస్థితి లేదన్నారు. .ప్రస్తుతం మా పంచాయతీ పరిధిలో అనేక గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు గడుతూరి రాధాకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ పాండురాజు, రాడ బాలయ్య దొర, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోండి

చవటపాడు గ్రామంలో సిమెంటు రహదారి నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత అన్నారు. చవటపాడు గ్రామస్తుల సౌకర్యార్థం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు నాలుగు లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంటు రహదారిని నిర్మాణ పనులను ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు మీనాకుమారి, ఎన్డీఏ కూటమి నాయకులతో కలసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చవటపాడు గ్రామంలో సిమెంటు రహదారి లేక గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 100 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను గ్రామస్తులు సమన్వయంతో సద్వినియోగం చేసుకోవాలని, వచ్చిన అవకాశాలను చేజార్చుకుంటే గిరి గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ శిరీష, పంచాయతీ వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి, వైకాపా సీనియర్ నాయకుడు గెమ్మేల సింహాచలం, ఎన్డీఏ కూటమి తెదేపాకు చెందిన సీనియర్ నాయకుడు దేపూరు వెంగళయ్య, అరడ వీరబాబు, గొల్లోరి మంగు, మధు, లోకేష్, ఇతర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలంలో ఈనెల 13వ తారీకునుండి రెవిన్యూ సదస్సులు జరుగుతాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజవొమ్మంగి తహశీల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. ఈ సదస్సుల్లో భూ బదలాయింపు, కుటింబీకుల భూముల పంపకాల మార్పులు, వారసత్య భూములు బదలాయింపు వంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సదస్సులు 2025 జనవరి 8 వరకు జరుగుతాయని తెలిపారు.

గంగవరం : కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను(గ్రామ సభలు) సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సిహెచ్. శ్రీనివాసరావు కోరారు. షెడ్యూలు ప్రకారం గంగవరం మండలం లో గల అన్నీ గ్రామాలల్లో రెవెన్యూ సదస్సుల గ్రామ సభలు నిర్వహించడం జరుగు తుందన్నారు. గ్రామ సభలల్లో ప్రజల భూ సమస్యల పరిష్కార నిమిత్తం దరఖాస్తు చేసుకొన

వలసి నదిగా ఆయన కోరారు. వచ్చిన దరఖాస్తులపై తగు విచారణ చేసి సదరు సమస్యలపై తగు చర్యలు తీసు కోవడం జరుగు తుందన్నారు. మండలంలో గల అందరూ ప్రజా ప్రతినిధులు గ్రామ సభలకు హాజరు కావాలని ఆయన కోరారు. 13 నుండి జనవరి 8వ తేదీ వరకు గ్రామ సభలో నిర్వ హించడం జరుగుతుందన్నారు. 13వ తేదీన జగ్గంపాలెం, ఓజు బంద, పోతం దొరపాలెం, 16న. సూరంపాలెం, దోనెల పల్లి, రాజుపేట లొద్ది, యామనాపల్లి. 17న. జీఎం పాలెం, రాజవరం, 18న. నేలదోనెలపాడు, కొండలం పాలెం, కామవ రప్పాడు. 19న. కొత్తాడ, ఎర్రంపాలెం, చిన్న గార్లపాడు, బయ్యనపల్లి, కొత్త రామవరం, చోడవరం. 20న, పాత రామవరం, ఉమ్మెత్త, పిడతా మామిడి. 21న వేములోవ, ఉయ్యాల మడుగు, మొల్లేరు, బి.శివరామపట్నం. 23న ఆర్.డి.పురం, లింగవరం, కట్టు మిల్లి లొద్దిపాలెం. 24న లక్కోడ, పిపి పాలెం, గోరగుమ్మి, 26న. దొర మామిడి, పెద్ద గార్లపాడు, 27న ఆముదాల బంధ, కుసుమ రాయి. 28న, రాజంపాలెం, గంగవరం, 30న కొమరవరం, ఎండపల్లి, ఈ రామవరం, 31న, పెద్ద అడ్డపల్లి, చిన్న అడ్డపల్లి, మర్రిపాలెం, ఎల్లాపురం. జనవరి 2న. మోహనాపురం, సీతారాంపాడు, లక్ష్మీపురం, శరభవరం. 3న.నీలవరం, పంద్ర పోలు, 4న కరకపాడు, పోతం దొరపాలెం, నువ్వు మామిడి. 6న. బర్రిమామిడి, జడేరు, కురమ గొంది, 7న ఏటి పల్లి, చీడి పాలెం. 8న. నెల్లిపూడి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగు తుందని ఆయన తెలిపారు.

నేడు కొయ్యూరులో మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్

విశాలాంధ్ర-కొయ్యూరు : నేడు కొయ్యూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బడుగు రమేష్ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ఎస్‌కేవి ప్రసాద్ తెలిపారు. స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎంపీడీవో ఎస్‌కెవి ప్రసాద్ మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి మండలంలో ఉన్న 33 పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ బడుగు రమేష్, జడ్పీటిసి వారానూక రాజు హాజరుకావాలని అన్నారు. అదేవిధంగా మండలస్థాయి అధికారులు కూడా ఈ సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు న్యాయ అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-బెలగాం : మంగళవారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహనా సదస్సును ఏర్పాటు చేయనున్నట్టు రెండవ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు ఎస్. దామోదరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 9.30 గం.లకు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అందరూ హాజరై విజవంతం చేసి చట్టాలపై అవగాహనా పెంచుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

ఉపాధి హామీ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్ల కాలువల నిర్మాణం కోసం 67 వర్కులు మంజూరు కాగా 252 లక్షల రూపాయలు కేటాయించబడినట్లు మండల ఇంజనీరింగ్ అధికారి గంట చంద్రమౌళి తెలిపారు. సోమవారంనాడు మండలంలోని లచ్చయ్యపేట, కోటసీతారాంపురం, పనుకుపేట, ఏగోటివలస, కాసాపేట అనంతరాయుడుపేట తదితర గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈపనులను త్వరితగతిన ప్రారంభించి చేయాలని నాయకులకు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే చర్యలు తప్పవు : ఎస్.డి.సి ధర్మచంద్రారెడ్డి

విశాలాంధ్ర-బెలగాం : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలే తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మచంద్రా రెడ్డి అన్నారు. సోమవారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని గిరిమిత్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో గిరిజనాభివృద్ధి సహాయ ప్రాజెక్టు అధికారి మురళీధరన్, కలెక్టరేట్ ఎఫ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తితో కలిసి వినతులు స్వీకరించారు.

డీలర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ : సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ

విశాలాంధ్ర-పార్వతీపురం : డీలర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.డివిజన్ పరిధిలో 36 చౌక ధరల దుకణాలకు శాశ్వత ప్రాతిపదికన డీలర్ పోస్టులను నియమించుట జరుగుతుందన్నారు. అర్హతగల అభ్యర్థులు డిసెంబరు 18లోగా పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గాని, సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో గాని స్వయంగా లేదా రిజిస్టర్ పోస్టులో సమర్పించవచ్చని తెలిపారు. 19న దరఖాస్తులు పరిశీలన, 21న హాల్ టికెట్ల జారీ, 23న పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాత పరీక్ష నిర్వహిస్తామని వివరించారు. 26న ఫలితాలు ప్రకటిస్తామని, 28న మౌఖిక పరీక్షను సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించి 30న తుది ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. ధరఖాస్తుదారు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు అయి ఉండాలని, నోటిఫికేషన్ జారీ చేసిన నాటికి 18 సంవత్సరాలు పూర్తయి 40 సంవత్సరాలు దాటని వారు అర్హులన్నారు. సంబంధిత చౌక ధరల దుకాణము నకు సంబంధించిన నివాసి అయి ఉండాలని స్పష్టం చేశారు. వికలాంగులకు కేటాయించిన చౌక ధరల దుకాణంనకు దరఖాస్తు చేసిన వారు సంబంధిత మండల నివాసి అయి ఉండాలని అయితే చౌక ధరల దుకాణానికి నియమించిన తరువాత నివాసము సంబందిత చౌక దరల దుకాణము గల ప్రదేశమునకు మార్చుకోవాలని ఆయన వివరించారు. చౌక ధరల దుకాణంనకు కేటాయించిన నిత్యావసర సరుకులు విడిపించుటకు తగిన ఆర్థిక స్థోమత కలిగి ఉండాలని, వారికి గల ఆర్థిక స్థోమత వివరాలు తెలుపుతూ స్వీయ డిక్లరేషన్/సర్టిఫికేట్ సమర్పించాలని ఆయన చెప్పారు. ధరఖాస్తుదారులకు ఎటువంటి న్యాయ స్థానాల శిక్షలు, పోలీసు కేసులు, గ్రామంలో ప్రతి కూల రిమార్కులు కలిగి ఉండరాదని అన్నారు. రిమార్కులు ఏమైనా ఋజువు అయిన ఎడల వారి నియామకము రద్దు చేస్తామని ఆయన ప్రకటించారు.ధరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు 80 మార్కులకు వ్రాతపరీక్ష నిర్వహిస్తామని, వ్రాత పరీక్షలో 30 మార్కులు లేదా అంత కంటే ఎక్కువ మార్కులు పొందిన అభ్యర్థులను అర్హులుగా పరిగణిస్తామని చెప్పారు. వ్రాత పరీక్షలో అర్హులు అయిన అభ్యర్థులలో అత్యధికముగా వచ్చిన మార్కులు ఆధారంగా 1:5 నిష్పత్తిలో ఎంపికచేసి మౌఖికపరీక్షను 20 మార్కులకు నిర్వహిఇస్తామని తెలిపారు. వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష లో పొందిన మార్కుల ఆధారముగా అర్హులైన అభ్యర్థుల జాబితా ను తయారు చేసి, వారి వ్యక్తి గత అంశములు పరిశీలన నిమిత్తము సంబంధిత తహసీల్దారుకు పంపి, తహశీల్దారు నివేదిక ఆధారముగా వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష లో అత్యధిక మార్కులు పొందిన అభ్యర్థులను ఎంపిక చేసి సంబంధిత చౌకధరదుకాణదారుగా నియమిస్తామని చెప్పారు. ధరఖాస్తు నమూనా తదితర వివరములు సంబంధిత తహశీల్దార్ కార్యాలయం నుండి లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఉచితముగా పొంద వచ్చని చెప్పారు. ఈనియామకాల ప్రకటన, ఏ షాపు ఏ కేటగిరికి చెందినది పూర్తి సమాచారం సంబంధిత తహశీల్దార్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యలయంలో స్వయంగా గాని, నోటీసు బోర్డులలో గాని తెలుసుకోవచ్చని ఆయన అన్నారు.

అన్నిరకాల సర్వేల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి అల్లూరి జిల్లాలో ప్రభుత్వం సూచించిన సర్వేలలో సచివాలయ సిబ్బంది స్పీడ్ పెంచాలని అనంతగిరి ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి లతో డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం ఎంపీడీవో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో అన్ని రకాల సర్వేలలో వెనుకబడి ఉన్నామని దానికి ఎందుకు వెనుకబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ వివరణ అడిగారని అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు సచివాలయ సిబ్బంది మందకొడిగా సర్వేలు చేస్తున్నారని అందుకనే మనం జిల్లాలో వెనుకబడి ఉన్నామని స్పీడ్ పెంచాలని సచివాల సిబ్బందిని కోరారు. ముఖ్యంగా సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల, అన్ని రకాల వ్యాపార దుకాణాల సర్వే, ఎన్పీసీఐ మొబైల్ బ్యాంక్ అకౌంట్ మరియు ఆధార్ నెంబర్ లింకు తప్పనిసరిగా చేయించుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు అదేవిధంగా హౌస్ హెల్డ్ జియో టాగింగ్ సర్వే మిస్సింగ్ సిటిజన్ డేటా వంటి సర్వేలు రెండు రోజుల్లో పూర్తి చేసి స్వర్ణ పంచాయతీ

వెబ్ సైట్ నందు గ్రామపంచాయతీల ఇంటి పన్ను అసెస్మెంట్ వివరాలు ఎటువంటి తప్పులు లేకుండా కార్యదర్శులు ఆన్లైన్లో నమోదు చేయాలి అని ఆదేశించారు అప్పుడే జిల్లాలో అనంతగిరి మండలం పురోగతి సాధిస్తుందని తెలిపారు అదేవిధంగా డిసెంబర్ నెల నుండి సచివాలయం సిబ్బంది అందరికీ ఆన్లైన్ విధానంలో అటెండెన్స్ వేసి జీతాలు పెడుతున్నామని స్పష్టం చేశారు ప్రతిరోజు ఉదయం 10:30 లోపు ఐదు గంటల తర్వాత తప్పనిసరిగా హాజరు వేయాలని ఎంపీడీవో సూచించారు.

గరిమండ, కన్నవరం గ్రామాల మధ్య రహదారి కల్వర్టు నిర్మించాలి

సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ మెంబర్ సాగిన సంజీవ్

విశాలాంధ్ర-కొయ్యూరు : అల్లూరి జిల్లా దేవుడు వరమిచ్చిన పూజారి కనుకరించడనే సామెతల మండలంలో మారుమూల పంచాయతీ బూదరాళ్ల పరిధిలోగల గ్రామస్తులు పరిస్థితులు తయారయ్యాయని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సాగిన సంజీవ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ కొయ్యూరు మండలంలోనే అతి మారుమూల పంచాయతీ అయినా బూధ రాళ్ల పరిధిలో గరిమండ కన్నవరం గ్రామాల మధ్య ఉన్న ఐదు కిలోమీటర్ల రహదారిని కల్వర్టును కాంట్రాక్టర్ మధ్యలో నిర్మాణము పనులు చేపట్టకుండా నిలిపివేయడంతో అవతల వైపు ఉన్న గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కన్నవరం వద్ద కల్వర్టు నిర్మాణం పూర్తి కాకపోవడంతో నల్లబెల్లి, బొడ్డు మామిడి, బి కొత్త వీధి, నేరెళ్ల బంధ, రాజులపాడు, గ్రామాల ప్రజలు నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు, ప్రయాణాలు చేసేందుకు నాన అవస్థలు ఎదుర్కోవలసిన దుస్థితి వారికి ఎదురైందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి మధ్యలో నిలిచిపోయిన గరిమండ గన్నవరం రహదారిని , కల్వర్టును నిర్మించి ఆ ప్రాంత ప్రజల యొక్క కష్టాలను తీర్చాలని ఈ సందర్భంగా సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ వార్డ్ మెంబర్ సంజీవ్ కోరారు.

అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ సమీక్ష



విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ సమీక్షించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వ్యవసాయశాఖ, ఉద్యాన వన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పౌర సరఫరాలు, ఎస్.ఎం.ఐ, సెరీ కల్చర్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, నైపుణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్షించారు. అమరావతిలో ఈనెల 11, 12 తేదీలలో రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్వహించనున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చించవలసిన అంశాలపై అధికారులతో ముందుగా సమావేశం నిర్వహించారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు సంక్షేమ పథకాల అమలు, రహదారుల నిర్మాణాలు, భవన నిర్మాణాలు, తాగునీటి పథకాలపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర మన్ పటేల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంఘం భవన నిర్మాణం కొరకు వినతి

విశాలాంధ్ర-వై రామవరం : వై.రామవరంలో ఆదివాసీ ఐక్య వేదిక చైతన్య సంఘం భవన నిర్మాణానికి ఉన్న స్థలాన్నిపరిశీలించి అనుమతి మంజూరు చేయాలని సోమవారం ఆదివాసీ జిల్లా అధ్యక్షులు వెదుల్ల లచ్చిరెడ్డి, సభ్యులు తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. అలాగే గిరిజన ప్రాంతాలలో నకిలీ ఎస్టీ కులధ్రువపాత్రలతో చెలామణీ అవుతున్నవారిని అరికట్టాలని వారు కోరారు. అనంతరం తహసీల్దార్‌ను దుశ్శాలువా తో మర్యాదపూర్వకంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు గుడ్ల త్రిమూర్తులు, ముర్ల సూరిబాబు, పల్లాల అబ్బాయిరెడ్డి పుడిగి లక్ష్మణరావు, పందురెడ్డిలు పాల్గొన్నారు.

రెండేళ్లల్లో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడమే ధ్యేయం

- పిహెచ్సీలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం
- రానున్న ఐదేళ్ళల్లో ప్రతి ఇంటికి తాగునీరు
- ఐటిడిఎలకు పూర్వ వైభవం తెస్తాం
- సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులు
- సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధి సాధ్యం
- డిఆర్సీ సమావేశంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ప్రజాప్రతినిధులు, జిల్లాయంత్రాంగం, అధికారుల సమిష్టి కృషి, సహకారంతో జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 33 శాతం గిరిజనులు ఉండే ఈ ప్రాంతం పూర్తిగా పేదరికం జిల్లా అని తెలిపారు. ఇటువంటి జిల్లాకు ఇన్చార్జ్ మంత్రిగా బాధ్యత తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. పదవులు, అధికారం శాశ్వతం కాదని, పదవీ కాలంలో చేసిన మంచి పనులే ప్రజల మదిలో చిరస్థాయిగా మిగిలిపోతాయని మంత్రి ఉద్బోధించారు. అందరి సహకారం, మంచి చేయాలనే తపన, చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన ప్రాంతాలపై దృష్టి సారించడం కన్నా, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ కనీస మౌలికవసతులు లేని గ్రామాలపై దృష్టి సారిస్తే కొంత సార్ధకత ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. జిల్లాలో ఇప్పటికీ చాలా గ్రామాలకు రహదారి సదుపాయం లేదని, ఆరోగ్యం బాగాలేకపోతే డోలీ మోతలు తప్పకపోవడం విచారకరమన్నారు. త్వరలో అన్ని మండలాల్లోని రోడ్లు సదుపాయం లేని గ్రామాలను గుర్తించి, రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడమే తన ముందున్న ధ్యేయమని అన్నారు. ఇందుకు అవసరమైన నిధులను సమకూరుస్తామని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి ఆటో లేదా అంబులెన్సు వెళ్లేలా వసతులు కల్పిస్తామని, వీటితో పాటు ఇతర కార్యక్రమాలపై దృష్టి సారించాల్సి ఉందని, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకరిస్తే కొంతవరకైనా మార్పు తీసుకురాగలననే నమ్మకం తనకు ఉందని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని, ఇందుకు అవసరమైన నిధుల కోసం అన్ని ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై సమీక్షించుకుంటూ, జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభించి నిలిచిపోయిన పనులను ప్రాధాన్యత క్రమంలో దశల వారీగా చేపడతామని అన్నారు. ముఖ్యంగా మధ్య, చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాపై అవగాహన వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి సమావేశాలు నిర్వహించడం వలన స్థానిక సమస్యలు కూడా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గిరిజన ప్రాంతం ఎక్కువగా ఉన్నందున ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ వహించి కొద్ది రోజుల్లోనే శాశ్వతంగా గుర్తుండిపోయే పనులను చేపడతామని మంత్రి వివరించారు. పార్వతీపురం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిఆర్సీ) సమావేశం జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు కె.అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక రాజేశ్వరి, ట్రైకార్ చైర్మన్ బొరగాం శ్రీనివాసులు, ఎంఎల్సీలు ఇందుకూరి రఘురామ్, పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, పార్వతీపురం మునిసిపల్ చైర్మన్ బి. విజయగౌరి, జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్వి. మాధవరెడ్డి, జెసి ఎస్ఎస్. శోబిక, సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి. యశ్వంత్ కుమార్ రెడ్డి తదితరులు భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు మాట్లాడుతూ జిల్లాలో 15 మండలాలకు గాను 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్సీలు) 24/7 ఉన్నాయని, రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున ఆరోగ్య కేంద్రాలు ఉండటం గమనార్హమని పేర్కొన్నారు. ఇక్కడ అవసరమైన పిహెచ్సీలు ఉన్నప్పటికీ, అందులో వైద్యులు, సదుపాయాలు, మందులు ఉండాలని, రోగులు వస్తే ఆదరించే పరిస్థితి ఉండాలని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పిహెచ్సీలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, వైద్యులు, మందులు, అంబులెన్సులు వంటి సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రక్తహీనత లోపం జిల్లాలో ఎక్కువగా ఉందని, దీనిపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఆరోగ్యం బాగాలేకపోతే డోలీ మోతలను నివారించేందుకు ప్రతి గ్రామానికి రానున్న రెండేళ్లలో రహదారి సౌకర్యం కల్పిస్తామని, ఇందుకు అవసరమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న ఐదేళ్లలో ప్రధానమంత్రి సుజల యోజన పథకం కింద ప్రతి ఇంటికీ తాగునీటి వసతి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గత ఐదేళ్లలో చాలావరకు నష్టం జరిగిందని, ఇతర రాష్ట్రాల్లో లక్షా ఏభై వేల కోట్ల వరకు నిధులు వెచ్చిస్తే, గత ఐదేళ్లలో రాష్ట్రంలో 2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసారని మంత్రి గుర్తుచేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మిషన్ మోడ్ లో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలనే కృత నిశ్చయంతో ఉన్నారని, ఈ పథకం కింద రానున్న ఐదేళ్లలో జిల్లాలోని ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామని తెలిపారు. జిల్లాలో జంఝావతి, తోటపల్లి, వంశధార, ఇతర నీటి వనరులు ఉన్నాయని, వాటి ద్వారా సమగ్రంగా తాగునీటిని ఉపయోగించుకొని మన్యం జిల్లా తొలి స్థానంలో నిలవాలని, ఆ

బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఇవన్నీ పూర్తయితే జిల్లాకు ప్రధాన సమస్య తీరుతుందన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం వర్షాలపై ఆధారపడాల్సి వస్తుందని, జంఝావతికి అంతరాష్ట్ర సమస్య ఉందని, ఆ సమస్యను పరిష్కరించు కోగలిగి, ఎత్తిపోతల పథకాలపై దృష్టి సారిస్తే జిల్లాలో సాగునీటి సమస్య తీరుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. జిల్లాలో రెండు ఐటిడిఎలు ఉన్నప్పటికీ గత ఐదేళ్లలో పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, మన ప్రభుత్వంలో ఐటిడిఎలు కోలాహలంగా ఉండేవని, వాటికి పునరుజ్జీవం తీసుకువస్తామని మంత్రి చెప్పారు. లాభసాటి ఉద్యానవన పంటలతో పాటు పండ్ల పరిశ్రమలను స్థాపించి మరింత అధిక లాభాలు ఆర్జించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇక్కడ జీడి, మామిడి, పైనాపిల్ వంటి పండ్ల రసాల తయారుచేసే పరిశ్రమలను నెలకొల్పాలని, ఇందుకు నైపుణ్యాభి. వృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పించి ఎంఎస్ఎంఈ లను ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని, పూర్తి స్థాయి అధికారులు కూడా లేరని, అందువలన అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉన్నందున, దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి వివరించారు. రూ. 850 కోట్లతో గుంతలు లేని రహదారుల నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని, ఈ పనులన్నీ సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే విద్యపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గత ఐదేళ్లలో పాఠశాలలు మూతపడ్డాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 17 డిఎస్సీలు జరిగితే, అందులో 11 డిఎస్సీలు ఈ ప్రభుత్వమే నిర్వహించిందని తెలిపారు. మరో 5 మాసాల్లో డిఎస్సీ తీయబోతున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం సమగ్ర కలెక్టరేట్ భవనం మాదిరిగా జిల్లాలో కూడా కొత్త కలెక్టరేట్ నిర్మాణం జరగాలని, ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కళ్ళాల్లోని ధాన్యాన్ని తడవకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైతే మిల్లులకు తరలించాలని మిల్లు యాజమాన్యం ఉపక్రమిస్తే తదుపరి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లాభసాటి ఉద్యానవన పంటలపై రైతులు దృష్టి సారించేలా ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఏనుగుల దాడితో రైతులు పండించిన పంటలు నష్టంపోకుండా తగిన చర్యలు చేపట్టాలని డీఎఫ్ఓను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఉన్న పిచ్చి మొక్కలను ఉపాధిహామీ పథకం కింద తొలగించేలా చర్యలు చేపట్టాలని డ్వామా పిడీని ఆదేశించారు. గ్రామ సచివాలయాల్లో ఉన్న వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య సహాయకుల పోస్టులను సంబంధిత శాఖల పరిధిలోకి తీసుకువస్తామని చెప్పారు. త్వరలో వెటర్నరీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేస్తామని, వెటర్నరీ బిల్డింగులను నాబార్డ్ నిధులతో నిర్మిస్తామన్నారు. జిల్లాలో సమీకృత భూసార పరీక్షా కేంద్రాన్ని, మత్స్య పెంపక కేంద్రాన్ని, జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సూపర్-6ను తప్పక అమలుచేస్తామని, త్వరలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో రూ. 140 కోట్లతో ఆధునిక వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, రహదారులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనల మేరకు ఇప్పటికే రహదారులతో పాటు ఇతర అభివృద్ధి పనులు గత ఆరు మాసాలుగా జరుగుతూ, జిల్లా అభివృద్ధి పథంలోకి వెళ్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లాలో నిర్వహిస్తున్న తొలి జిల్లా సమీక్షా మండలి సమావేశమని అన్నారు. ఇది గిరిజన ప్రాంతమని, 33 శాతం మంది గిరిజనులు ఉండే ప్రాంతమని మంత్రికి కలెక్టర్ వివరించారు. ప్రకృతి సోయగాలకు, సహజ సిద్ధ అందాలకు జిల్లా నెలవని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లోని జిల్లా అధికారులను సమన్వయం చేసుకొని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ మంత్రికి తెలిపారు. గౌరవ ఇంచార్జి మంత్రివర్యుల సూచనలు, సలహాలతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషిచేస్తామని కలెక్టర్ మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె. హేమలత, సిపిఓ పి. వీర్రాజు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా. ఎస్. మన్మధరావు, డిపిఓ టి. కొండలరావు, జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి వి. రాధాకృష్ణ, బిసి సంక్షేమ శాఖ అధికారి ఎస్. కృష్ణ, డిఎంసిఎస్ పి. శ్రీనివాసరావు, డ్వామా పీడి కె. రామచంద్రరావు, ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్ రాణి, జిల్లా ఉద్యానవన అధికారి కె.ఎస్ వరప్రసాద్, జిల్లా మత్స్య శాఖాధికారి వి. తిరుపతయ్య, జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. తిరుమల నాయుడు, ఇరిగేషన్ ఈఈ ఆర్. అప్పల నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. విజయపార్వతి, వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డా. ఎం.ప్రవీణ్ కుమార్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఈఈ ఒ. ప్రభాకరరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎండి. గయాజుద్దీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : సోమవారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని గిరిమిత్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో గిరిజనాభివృద్ధి సహాయ ప్రాజెక్టు అధికారి మురళీధరన్, కలెక్టరేట్ ఎఫ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తితో కలిసి వినతులు స్వీకరించారు.

పిజిఆర్ఎస్‌కు 114 అర్జీలు : పార్వతీపురం మండలం వివేకానంద కాలనీ, మెహర్ బాబా వీధిలో నివసిస్తున్న హనుమానిశెట్టి విశ్వేశ్వరరావు తను వృద్ధాప్యంతో బాధ పడుతున్నానని తన కుమారుడు పోషించను అంటున్నాడని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు. పార్వతీపురం మండలం తాళ్ళబురిడి గ్రామానికి చెందిన బి. గంగరాజు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాన్ని వేరే వారు ఆక్రమణ చేసి, ఇంటి పట్టా కూడా దాచిపెట్టి ఉన్నారని ఆక్రమణకు గురైన నా ఇంటి స్థలాన్ని నాకు ఇప్పించాలని అర్జీ అందజేశారు. గోచెక్క, కోన, దబ్బగెడ్డ, పుట్టూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిఈఓలు, టీఏలుగా 2022-23 సం. పనిచేసామని, ప్రభుత్వం జీతాలు ఇవ్వలేదని, జీతాలను ఇప్పించాలని కోరుతూ సిహెచ్ రమణ, ఇతరులు వినతిపత్రం సమర్పించారు. కురుపాం మండల కేంద్రానికి చెందిన కె. మణి ప్రభుత్వ గృహాన్ని మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన సి. శామ్యూల్ డి పట్టా అయినటువంటి భూమి నాపేరు మీద ఉన్నప్పటికీ నా భూమి కాదని వేరేవాళ్లు దౌర్జన్యంగా ఆక్రమణ చేసుకుంటున్నారని దరఖాస్తు అందజేశారు. పార్వతీపురం మండలం పెద బొండపల్లి గ్రామానికి చెందిన చల్ల సింహాచలం ఆరోగ్య పెన్షన్ రద్దు చేయడం వలన ఇబ్బంది పడుతున్నానని, ఆరోగ్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం, అడ్డాపుశీల గ్రామ పంచాయతీ బంటువానివలస గ్రామానికి చెందిన ఒ.గౌరినాయుడు గోకులం (గోశాల) ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి మంజూరు చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు సమర్పించారు. కొమరాడ మండల కేంద్రంలో ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో 4 సెంట్లు భూమిని 1992లో ప్రభుత్వం కేటాయించిందని ఆ భూమిని మరడాన అప్పునాయుడు, పాంటూరు రాములు, గొర్లి సాంభమూర్తిలు అన్యాయంగా ఆక్రమించారని, ఎన్ని మార్లు స్పందనలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తమ భూమిని ఆక్రమణదారుల నుండి విడిపించి ఇప్పించవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేశారు. పార్వతీపురం మండలం, కొత్తవలస కొత్తవీధి నుండి గర్బపు శ్రీనివాసరావు తనకు జియ్యమ్మవలస మండలం, దంగభద్ర (అర్నాడ దరి) దగ్గరలో 0.96 సెంట్ల భూమి ఉందని, గతంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియ తరువాత ఆన్లైన్ వెబ్ ల్యాండులో తన భూమి వివరాలు కనిపించడం లేదని, చర్యలు తీసుకోవాలని కోరుతూ తప్పులు లేకుండా ఆన్లైన్ వెబ్ ల్యాండ్ లో నమోదు చేయాలని కోరారు. గుమ్మలక్ష్మిపురం మండలం, రాయగడ జమ్ము పంచాయితీ గ్రామానికి 2021-22 సంవత్సరంలో గొరడ నుండి వల్లాడ గ్రామానికి మట్టి రోడ్డు వేశారని రోడ్డు సక్రమంగా వేయకపోవడం వల్ల వర్షాలు పడి మట్టి రోడ్డు కొట్టుకుపోయిందని నడవడానికి ఇబ్బంది పడుతున్నామని తారు రోడ్డు మంజూరు చేయవలసిందిగా కోరారు. సాలూరు మండలం నుండి బవిరెడ్డి సత్యప్రసాద్ సాలూరు మున్సిపాలిటిలో పిరియడ్ టైమ్ పని పూర్తి చేసినా 2 సంవత్సరాల నుండి రావలసిన డబ్బులు ఇవ్వడం లేదని చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, డిఎం&హెచ్ఓ, పంచాయతీ రాజ్‌శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పశు సంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఉద్యానవన శాఖ, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

10న కిశోర వికాసం మండలస్థాయి శిక్షణ : సిడిపిఓ లక్ష్మి

విశాలాంధ్ర-గంగవరం : ఈనెల 10న స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో కిశోర బాలిక మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని మహిళా సంరక్షణ కార్యదర్శిలు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, స్కూల్స్, కాలేజీ ల నుండి ఒక్కొక్కరు చొప్పున టీచర్స్ ఈ శిక్షణ కు హాజరవుతారన్నారు . డివిజినల్ స్థాయిలో శిక్షణ పొందిన ఐసిడిఎస్ మండల పరిషత్, హెల్త్ వెలుగు, విద్యా శాఖకు సంబంధించిన అధికారులు, గ్రామ స్థాయి అధికారులకు శిక్షణను ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన తరువాత పైన తెలిపిన వారందరూ వారి వారి స్కూల్స్, పంచాయతీలలో గల కిషోరీ బాలికలకు ఆరోగ్యం, విద్య, పోషణ, కెరీర్ గైడెన్స్, సాంఘిక మనో వికాసాలు, ఉపాధి కల్పన మొదలగు అంశాలపై 11 నుంచి 18 సంవత్సరాల బాలికలకు, క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని సిడిపిఓ లక్ష్మి తెలిపారు.

సినిమ హాలుని సబ్ కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి వెంకటేశ్వర సినిమహాలుని ఏసీ సినిమహాలుగా మార్చడం కోసం యాజమాన్యం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవడంతో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ సోమవారం థియేటర్ ను పరిశీలించారు,ప్రభుత్వ నిబంధనల ప్రకారం థియేటర్ నడపాలని ఆమె సూచించారు, ఫైర్ సేఫ్టీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు, పలు రికార్డులను తనిఖీ చేశారు,ఆమె వెంట తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

అప్పయ్యపేట ఎస్సీ కాలనీలో నీటి సమస్యను తీర్చండి



విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని అప్పయ్యపేట గ్రామంలో ఎస్సీకాలనీలో గతకొన్ని రోజులుగా మంచినీరు సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఖాళీ నీటికుండలు పట్టుకుని వచ్చి మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నోసార్లు తెలియజేసిన పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమకు మంచినీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. కాలనీలోని మహిళలంతా వినతిపత్రం ఇచ్చిన తర్వాత ఎంపీడీవో త్రివిక్రమరావు ఆర్డబ్ల్యూఎస్ జేఈ పవన్‌కుమార్, సచివాలయం సిబ్బంది కాలనీ సందర్శించి త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంపు ఆపరేటర్‌కు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

బాల్య వివాహాలపై విస్తృత ప్రచారం చేయాలి

ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కె.విజయకుమారి

విశాలాంధ్ర-కొయ్యూరు : బాల్య వివాహాల పట్ల అంగన్వాడీ కార్యకర్తలు విస్తృతంగా గ్రామాల్లో ప్రచారాలు చేపట్టాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కె విజయ కుమారి అన్నారు సోమవారం మండలంలో వలసంపేట, గాదిగుమ్మి, పి మాకవరం అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అలాగే అంగన్వాడి కేంద్రం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న పౌష్టికాహారం యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇద్దరుగర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు చేపట్టారు బాల్యవాహాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని వాటిని నిర్మూలించేందుకు కృషి చేయాలని హామీ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్‌తోపాటు సూపర్వైజర్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

మలేరియా గుర్తింపులో ఆశాలదే కీలకపాత్ర

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మలేరియా తక్షణ గుర్తింపులో ఆశావర్కర్లదే కీలకపాత్ర అని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు.

సోమవారం రావాడ రామభద్రపురం పిహెచ్సీని తనిఖీ చేసి ఎఎన్ఎంలకు, ఆశావర్కర్లకు మలేరియా యొక్క తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాలని, జ్వరం ఉన్న ప్రతీ ఒక్కరికి వీలైనంత త్వరగా చికిత్స అందజేయాలని తద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించాలని సూచించారు. ల్యాబ్‌ను తనిఖీచేసి అందులో నిర్వహిస్తున్న దస్త్రాలను పక్కాగా రాసుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్ సురేష్‌కి సూచించారు. సమావేశానికి హాజరైన ఆశావర్కర్లకు మలేరియా టెస్ట్‌లు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మందులు పూర్తిస్థాయిలో ఉన్నాయని పాజిటివ్ వచ్చిన వెంటనే తనకు తెలియజెయ్యాలని వైద్యాధికారి చీకటి శంకరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి రాధాకృష్ణ, సూపర్ వైజర్ ఎస్తేరు రాణి, ఎఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

వేగం పుంజుకున్న తెదేపా సభ్యత్వ నమోదు

సభ్యత్వ నమోదుతో బీమా సదుపాయం... తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-చింతపల్లి : తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగం పుంజుకుంది. మండలంలోని కొత్త పాలెం పంచాయితీ, కడశిల్ప గ్రామంలో తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణ చంద్ర రావు ఆధ్వర్యంలో సోమవారం కడశిల్ప గ్రామంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె, పట్టణం తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ తెలుగు తమ్ముళ్లు ఎక్కడికక్కడ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. వంద రూపాయలతో సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలనీ, సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి అన్ని విధాలుగా బీమా వర్తిస్తుందని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యాలతో పార్టీలో సభ్యత్వాన్ని పొందేందుకు ప్రతి ఒక్కరిని తెదేపా ప్రోత్సహిస్తోందని, కనుక ప్రతీ ఒక్కరు సభ్యత్వం పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

గర్భిణులు ఆసుపత్రిలో ప్రసవం పొందాలి : వైద్యాధికారి డీకే హిమబిందు

విశాలాంధ్ర-సీలేరు : గర్భిణులు విధిగా ఆస్పత్రిలోనే ప్రసవం పొందేలా ఏర్పాట్లు చేసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు ఆస్పత్రిలో ప్రసవం పొందడం సురక్షితమని, పురిటినొప్పులు ప్రారంభమైన తరువాత ఆస్పత్రికి తరలించడం కంటే గర్భిణులు ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా ఆసుపత్రిలో చేరాలన్నారు. గర్భిణీ ఆసుపత్రిలో ప్రసవం పొందితే తల్లి బిడ్డకు క్షేమకరమన్నారు. గఅహాల్లో ప్రసవం పొందడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రిలో ప్రసవం పొందిన గర్భిణులకు ప్రభుత్వ నగదు ప్రోత్సాహాలను అందిస్తుంది అన్నారు. గర్భిణీలు చింతపల్లిలోనున్న వసతి గఅహన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహంలో చేరిన గర్భిణులకు మెరుగైన వసతి కల్పిస్తూ వైద్యుల పర్యవేక్షణలో ప్రసవం జరుగుతుందన్నారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు. గర్భిణీలు 9 నెలల కాలంలో కనీసం ఒకసారైనా అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవాలన్నారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవడంవల్ల ప్రమాదకర ప్రసవాలను ముందుగానే గుర్తించే అవకాశం ఉందని ఆమె తెలిపారు.

బీజేపీ పార్టీ పాడేరు అసెంబ్లీ 284 బూత్ సంస్థగత ఎన్నిక

అధ్యక్షులుగా దూరు బాలకృష్ణ, కార్యదర్శి గా గంగాపూజారి మంగతల్లి ఎన్నిక

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కొత్త పాడేరు గ్రామంలో పాడేరు మండలం బీజేపీ మండలం అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ సంస్థగత ఏ ఆర్ ఓ లకే అబ్బాయి దొర సమక్షంలో 284 బూత్ అధ్యక్షులుగా దూరు బాలకృష్ణ, కార్యదర్శి గా గంగాపూజారి మంగతల్లి,10 మంది సభ్యులుగా సల్ల రామకృష్ణ ప్రతిపాదిస్తే ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పాల్గొని పార్టీ కార్యకర్తలు అందరూ వారి బూత్లో బూత్ కమిటీ 12 మందితో వేసి పార్టీ సంస్థగత నిర్మాణానికి తోడు పడాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో అందరూ ఇప్పుడు నుండి సిద్ధం అవ్వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పెనుమాక రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల్ పాత్రుడు, సీనియర్ నాయకులు కుడుముల వెంకట రమణ, పాంగి ఈశ్వరరావు, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు పాపిటా రాజు, బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేయండి

సమీక్ష సమావేశంలో వెలుగు సిబ్బందికి ఏపీఎం శ్రీనివాసరావు సూచన

విశాలాంధ్ర-చింతపల్లి : వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆశాఖ ఏపీఎం శ్రీనివాసరావు అన్నారు. తన కార్యాలయంలో సిబ్బందితో సోమవారం సమావేశమైన ఆయన వెలుగు ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ మధ్యనే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన వెలుగు సీసీలు, సిబ్బందితో సమావేశమై జరుగుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. అదే క్రమంలో జరగబోవు కార్యక్రమాలపై సీసీలు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగు ద్వారా డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని డ్వాక్రా సంఘాలను సమావేశపరిచి అవగాహన కల్పించాలన్నారు. డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించే విధంగా సూచనలు చేయాలన్నారు. అదేవిధంగా శ్రీనిధి లబ్ధిదారులను గుర్తించివారు శ్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం ధరలు తగ్గించిన ప్రభుత్వం : ఎక్సైజ్ సిఐ ఆచారి

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించిదని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సి. ఐ. ఆచారి సోమవారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. మాన్సన్ హౌస్ బ్రాంది పాత ధరలను కొత్త ధరలను వెల్లడించారు. మాన్సన్ హౌస్ (750 ఎం ఎల్) పాత ధర రూ.870లు, కొత్త ధర రూ.760 లుగా విక్రయిస్తారని చెప్పారు. పింట్ (375 ఎం. ఎల్) పాత ధర రూ.440లు, కొత్త ధర రూ.380లు, నిప్(180 ఎం. ఎల్) పాత ధర రూ.220 లు, కొత్త ధర రూ.190లకు మద్యం దుకాణాలలో విక్రయిస్తారని చెప్పారు. ప్రస్తుతం పాడేరు మద్యం దుకాణంలో ఓల్డ్ స్టాక్ నిల్వ ఉంటే పాత ఎం. ఆర్.పి ధరలకు విక్రయిస్తారని పేర్కొన్నారు. కొత్త స్టాక్ వస్తే కొత్త ఎం ఆర్పి ధరలకు విక్రయిస్తారని తెలియ జేసారు. మద్యం కొనుగోలు దారులు పాత కొత్త ధరలను గమనించాలని సూచించారు.

గుర మంద, శేషరాయిలను టూరిస్ట్ ప్రాంతాలుగా గుర్తించండి

విశాలాంధ్ర-వై.రామవరం : అల్లూరి జిల్లా వై.రామవరం మండలం యార్లగడ్డ మీదుగా అటవీ ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా ఉన్న గుర మంద విశ్వనాథస్వామి ఆలయం, శేషరాయి జలపాతాల ఉన్న ప్రాంతాలు విహారయాత్రలకు అనువుగా ఉన్నందున కార్తీక మాసం,వేసవి కాలంలో ఎంతోమంది టూరిస్టులు వస్తున్నారని అధికారులు ఆ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గురమంద ఆలయ కమిటి కన్వీనర్ పల్లాల వెంకటరమణారెడ్డి కోరారు గతంలో అప్పటి సబ్ కలెక్టర్ వినోద్ కుమార్, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, స్వీడన్ దేశస్తులు సిసిలీయా దంపతులు ఇక్కడ పర్యటించారని అన్నారు. రహదారులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుండి టూరిస్ట్ నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు పల్లాల రవిరెడ్డి, ఎం.రామకృష్ణారెడ్డి, ఎం.సురేష్ రెడ్డి, పి.కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పీఎల్జీఏ వారోత్సవాలు

విశాలాంధ్ర-చింతపల్లి : ఈనెల 2 నుంచి 8వరకు మావోయిస్టుల పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ప్రతిఏటా డిసెంబర్ 2 నుంచి 8వ తేది వరకు జరిగిన వారోత్సవాలలో ఎటువంటి హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో పాటు, ముఖ్య కూడళ్ళు, అనుమానిత ప్రదేశాలలో భద్రతను పటిష్టం చేయడం, ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేయడంతో ఎక్కడా, ఎటువంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా పిఎల్‌జిఏ వారోత్సవాలు ముగిసాయి.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-హుకుంపేట : మండల కేంద్రంలో గల స్థానిక పంచాయతీ డి.చింతలవీధి గ్రామంలలో మధ్య వీధిలో పంచాయతీ నిధులు 2 లక్షలు ఏభై వేలు రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు స్థానిక సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ చేతులు మీదుగా సోమవారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణం పనులు కాంట్రాక్ట్ నాణ్యత,ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా గ్రామస్తులు చూడాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ వెంకట్ ,నాయకులు సూరిబాబు, గ్రామస్తులు రామయ్య,వీర్రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.